# చేపలు పట్టడానికి వెళ్ళిన ఎలుగుబంటి



ఎలుగుబంటి తన ఇంటిని సర్దుకుంది. అది కొన్ని
చేపలను పట్టుకోవాలనుకుంది. ఇక్కడైతే
అందంగా కనిపిస్తుంది.



IN-LLP-16-0095_Text_BearGoesFishing.indd 2 6/16/23 16:28



IN-LLP-16-0095_Text_BearGoesFishing.indd 3 6/16/23 16:28






అది చేపలను పట్టడానికి
గాలం తీసుకుంది.  చెరువులో
చేపలు పట్టడానికి
బయలుదేరింది.

గాలానికి ఎరను గుచ్చింది.



IN-LLP-16-0095_Text_BearGoesFishing.indd 6 6/16/23 16:28

తరువాత నీళ్ళలో వేసింది. చేపలు
చిక్కడం కొరకు ఎదురుచూస్తూ
కూర్చుంది.



IN-LLP-16-0095_Text_BearGoesFishing.indd 7 6/16/23 16:28



చేపలు తెలివిగలవై ఉన్నాయి. అవి ఆ గాలాన్ని చెట్టువేరులో గుచ్చాయి.


IN-LLP-16-0095_Text_BearGoesFishing.indd 8 6/16/23 16:28


చేప చిక్కిందని ఎలుబంటి

అనుకుంది.  అది బలంగా

గాలాన్ని లాగింది. కానీ గాలం

బయటకు రాలేదు.





పెద్ద చేపనే చిక్కి ఉంటుందని

ఎలుగుబంటి భావించింది.

అది మళ్ళీ బలంగా లాగింది.

కానీ గాలానికి ఉన్న కర్ర


విరిగిపోయింది.

IN-LLP-16-0095_Text_BearGoesFishing.indd 10 6/16/23 16:28

ఎలుగుబంటికి కోపం వచ్చింది.



IN-LLP-16-0095_Text_BearGoesFishing.indd 11 6/16/23 16:28




ఎలుగుబంటి తన ఇంటికి వెళ్ళింది.

వల తీసుకుని తిరిగి వచ్చింది.







IN-LLP-16-0095_Text_BearGoesFishing.indd 13 6/16/23 16:28

వలను నీటిలో వేసింది.



చేపలు తెలివైనవి.

అవి వలను కొరికేసాయి.




ఎలుగుబంటికి బాగా కోపం వచ్చింది.

చేపలకు గుణపాఠం చెప్పాలనుకుంది.

ఇప్పుడు నేనే స్వయంగా వెళ్ళి


పట్టుకుంటాననుకుంది.



IN-LLP-16-0095_Text_BearGoesFishing.indd 16 6/16/23 16:28

అది చెరువులోకి దూకింది.





లోపల ఎన్నో అందమైన చేపలు ఉన్నాయి.

అవి దాని చుట్టూ ఈదడం మొదలుపెట్టాయి.

కలిసి ఆడుకోవడం మొదలుపెట్టాయి.



ఎలుగుబంటికి ఇది బాగా నచ్చింది.

ఎలుగుబంటితో కలిసి ఉండడం చేపలకు

కూడా  బాగా నచ్చింది.

IN-LLP-16-0095_Text_BearGoesFishing.indd 19 6/16/23 16:28

ఇప్పటి నుండి చేపలను పట్టొద్దని
ఎలుగుబంటి అనుకుంది.
ఎప్పుడు అనిపిస్తే అప్పుడు వీటితో
ఆడుకోవచ్చు అనుకుంది.

